ప్రజల చేతిలో
www.ayudamdaily.com
ఆయుధం
The Common People's Voice
గురువారం | ఆగస్టు 06, 2026 | సంపుటి : 7 | సంచిక : 59 | పేజీలు : 2

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపీఎస్

2 లో

ప్రెషర్ గ్రూప్‌గానే సీజేపీ

- ఇప్పుడు దేశానికి కావాల్సింది అదే
- ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో నమ్మకం పోయింది
- అభిజీత్ దీప్కే

"న్యాయవ్యవస్థ, రాజకీయ వ్యవస్థ, మీడియా, ఎన్నికల సంఘంపై ప్రజలు నమ్మకం కోల్పోయారు. మా ఉద్యమానికి దేశవ్యాప్త మద్దతు లభించింది. ఈ ఉద్యమం పెరిగేకొద్దీ, మద్దతు కేవలం విద్యాపరమైన అంశాలకే పరిమితం కాలేదు. ఈ వ్యవస్థల తీరుపై కూడా వ్యక్తమయ్యింది. ప్రస్తుతం రాజకీయ పార్టీల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ప్రజలు ఉదయం ఒకరికి ఓటేస్తే, సాయంత్రానికి వేరొకరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితి ఉంది. అందువల్ల ఈ వ్యవస్థల్లో జవాబుదారీతనం తీసుకురావడానికి ఒక ప్రెషర్ గ్రూప్ అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతానికి సీజేపీ ఒక ప్రెషర్ గ్రూప్‌గానే ఉంటుంది. ఎందుకంటే ఇప్పుడు భారతదేశానికి కావాల్సింది అదే."

– అభిజీత్ దీప్కే, సీజేపీ వ్యవస్థాపకుడు

ఢిల్లీ, ఆయుధం:

ప్రస్తుత తరుణంలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ఒక 'ప్రెషర్ గ్రూప్'గా మాత్రమే ఉంటుందని ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో జరగనున్న సీజేపీ కోర్ కమిటీ సమావేశానికి ముందు, బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియా, న్యాయవ్యవస్థ వంటి ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో నమ్మకం తగ్గుతోందని, సీజేపీ కోర్ కమిటీ సమావేశంలో వీటిపైనే ప్రధానంగా చర్చించనున్నట్లు దీప్కే వెల్లడించారు. దీనితోపాటు ఈ20 పెట్రోల్, నిరుద్యోగ సమస్యపై కూడా చర్చిస్తామని పేర్కొన్నారు. సీజేపీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశిస్తుందా? అనే ప్రశ్నకు దీప్కే స్పందిస్తూ, తమ సంస్థ కంటే మీడియానే దీనిపై ఎక్కువ ఉత్సాహం చూపిస్తోందని అన్నారు.

బాధ్యత పెరిగింది!

"దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలకు దేశవ్యాప్త స్పందన లభించింది. దీనితో మాపై బాధ్యత పెరిగింది. మాపై ప్రజల అంచనాలు కూడా ఎక్కువ అయ్యాయి. ఈ కోర్ కమిటీ సమావేశంలో, సీజేపీని ఎలా బలోపేతం చేయాలనేది నిర్ణయించడంతోపాటు, భవిష్యత్ కోసం ఒక ముసాయిదా రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తాం" అని దీప్కే తెలిపారు.

మిగతా2లో..

తుమ్మిడిహెట్టి ఎత్తుకు అనుమతించండి

- ఎత్తు పెంచిన మహారాష్ట్రలో ముంపు ప్రభావం ఉండదు
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

ఢిల్లీ, ఆయుధం: ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంపునకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ కి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి జల్‌శక్తి మంత్రిత్వ శాఖ కార్యాలయంలో కేంద్ర మంత్రి తో సమావేశమయ్యారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యత, ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి తాను రాసిన లేఖ, దానికి ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జల్‌శక్తి శాఖకు పంపిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని గుర్తు చేశారు. 148 మీటర్ల నుంచి 152 మీటర్ల వరకు ఎత్తుతో బ్యారేజీ నిర్మాణంపై పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్ అధ్యయనం నిర్వహించిందని కేంద్ర మంత్రి కి వివరించారు.

CWPRS అధ్యయనం ప్రకారం 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా, 152 మీటర్ల ఎత్తులో నిర్మించినా ముంపులో పెద్దగా తేడా లేదని స్పష్టమైందని తెలిపారు. ముంపులో 50 శాతం నదీ గర్భం (రివర్ బెడ్) లోనే ఉంటుందని చెప్పారు. 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మిస్తే (మిగతా 2 లో..)

మెగా లెదర్ పార్క్‌కు కేంద్రం వెంటనే ఆమోదించాలి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- రూల్-377 కింద లోక్‌సభలో కేంద్రాన్ని కోరిన ఎంపీ
- ఉపాధి కల్పించే ప్రాజెక్టు ఆమోదాన్ని వేగవంతం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి

వరంగల్, ఆయుధం: జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో ప్రతిపాదించిన మెగా లెదర్ పార్క్‌కు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదం తెలపాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. బుధవారం లోక్‌సభలో రూల్ 377 కింద ఈ అంశాన్ని ప్రస్తావించిన ఎంపీ, తెలంగాణ ప్రభుత్వం పంపిన ప్రతిపాదన చాలా కాలంగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండడంతో ఉపాధి కల్పనకు దోహదపడే కీలక ప్రాజెక్టు ఆలస్యమవుతోందని పేర్కొన్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో ప్రభుత్వ గుర్తించిన 120 ఎకరాల్లో తెలంగాణ స్టేట్ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్ (టీఎస్ఎల్ఐపీసీఓ) ఆధ్వర్యంలో మెగా లెదర్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినట్లు తెలిపారు. రాష్ట్రంలో లెదర్ పరిశ్రమకు అవసరమైన ముడి పదార్థాల లభ్యతతో పాటు ఎఫ్‌డీఐ, నిఫ్ట్, గిల్ట్ వంటి సంస్థల సహకారం కూడా అందుబాటులో ఉందని వివరించారు. ఈ ప్రాజెక్టు అమలైతే ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు చెందిన యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికీ కేంద్రం నుంచి ఆమోదం రాకపోవడంతో ప్రాజెక్టు ముందుకు సాగడం లేదన్నారు. ఉపాధి కల్పనకు దోహదపడే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి ఆమోద ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమలు, జౌళి శాఖను వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు.

ఇకపై అత్యవసర సేవలకు.. 100 కాదు ..112

- అత్యవసర సమయాల్లో అండగా ఉండేందుకు అందుబాటులో 112 సేవలు
- డయల్ 112 సేవలను ప్రారంభించిన డీజీపీ సీవీ ఆనంద్
- ఒకే గొడుగు కిందకు పోలీసు, అగ్నిమాపక, వైద్య సేవలు

హైదరాబాద్, ఆయుధం: తెలంగాణలో అన్ని అత్యవసర సేవల కోసం రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ డయల్ 112 సేవలను అధికారికంగా ప్రారంభించారు. 100 పోలీస్, 101 అగ్నిమాపక, 108 వైద్య సేవలను ఒకే గొడుగు కింద 112 ద్వారా అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 112కు బాధితులు ఫోన్ చేయగా వారి పరిష్కారానికి సిబ్బంది మానిటరింగ్ చేస్తోంది.

అత్యవసర సమయాల్లో, ఆపద కాలంలో అండగా ఉండేందుకు 112 సేవలను, ఏఐ ఆధారిత కాల్ సిస్టమ్‌ని అందుబాటులోకి తీసుకొచ్చారు. గతంలో 34 నిమిషాల్లో స్పందించగా ఇవాళ్టి నుంచి 2 నిమిషాల్లోనే రియల్ టైమ్ రెస్పాన్స్ ఇస్తుంది. ఈ కార్యక్రమంలో డీజీలు విక్రమ్ సింగ్ మాన్, శ్రీనివాస్, కమల్ హాసన్ రెడ్డి, సీపీ రమేష్ రెడ్డి, సుమతి, సజ్జనార్, జాయింట్ సీపీ గజరావ్ భోపాల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ సికా గోయల్, సీఐడీ చీఫ్ చారు సిన్హా పాల్గొన్నారు.

112 కాల్‌తో మొత్తం 18 సేవలు :

112కు సంబంధించి విజయవంతంగా పరీక్షలన్నీ పూర్తి చేసి ఇవాళ ప్రారంభించారు. పోలీస్, మెడికల్, ఫైర్, విమెన్ సమస్యలు, హైడ్రా కోసం 112 లో యాడ్ చేశారు. చైల్డ్ హెల్ప్‌లైన్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఎలక్ట్రిసిటీ, జీహెచ్ఎంసీ లాంటి 18 సేవలు 112కు డయల్ చేస్తే ఫాల్ అప్ చేస్తున్నారు. ప్రజల్లో అవగాహన కల్పించి, సకాలంలో సేవలు అందేలా పోలీసులు చూస్తున్నారు. అంతేకాదు ఎన్ఆర్ఐ డెస్క్ కూడా అందుబాటులోకి తెచ్చి వారి సమస్యలు 112కు కాల్ చేస్తే పరిష్కరించేలా చర్యలు చేపట్టారు.

పెద్ది మరణం ఉమ్మడి జిల్లాకు తీరని లోటు

- నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

వరంగల్, ఆయుధం: నల్లబెల్లి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దశదిన కార్యక్రమ, సంతాప సభ ఏర్పాట్లను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజా సేవలో అందించిన సేవలను, తెలంగాణ ఉద్యమంలో పోషించిన కీలక పాత్రను, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషిని స్మరించుకున్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పార్టీకి, తెలంగాణ ఉద్యమానికి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

దురాశే సైబర్ నేరగాళ్లకు ఆయుధం

- అప్రమత్తతే రక్షణ
- వ్యక్తిగత, బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దు
- కలెక్టరేట్ సిబ్బందికి సైబర్ భద్రతపై అవగాహనలో ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి డీసీపీ ధార కవిత

హనుమకొండ, ఆయుధం: దురాశ, అవగాహన లేమిని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని, అప్రమత్తతో వ్యవహరిస్తేనే ఇటువంటి నేరాలను నివారించవచ్చని హనుమకొండ డీసీపీ ధార కవిత అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సిబ్బందికి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి, డీసీపీ ధార కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కంప్యూటర్లు, ఇంటర్నెట్, డిజిటల్ పరికరాల వినియోగం పెరిగిన నేపథ్యంలో ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు గణనీయంగా పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా సైబర్ నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ ప్రయోజనాలు, తక్కువ ధరలకు వస్తువుల విక్రయం, ఉద్యోగ అవకాశాలు, పెట్టుబడులపై అధిక లాభాలు వంటి ఆశాజనకమైన ఆఫర్లతో ప్రజలను వలలో వేసుకుంటున్నారని చెప్పారు. అనంతరం ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం, డెబిట్, క్రెడిట్ కార్డు సమాచారం, వ్యక్తిగత వివరాలను ఫోన్ కాల్స్, మెసేజ్‌లు లేదా లింకుల ద్వారా సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలను నమ్మి పెట్టుబడులు పెట్టరాదని, అపరిచిత వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత లేదా బ్యాంకు వివరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ, ఉన్నత విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయనే ఆశ చూపి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల నివారణకు అప్రమత్తంగా ఉంటూ, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తామని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ శ్రీనివాస్, డిఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, హనుమకొండ, కాజీపేట ఏసీపీలు పింగిలి ప్రశాంత్ రెడ్డి, నరసింహారావు, డీఆర్‌డీఓ మేన శ్రీనుతో పాటు జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

యూపీఐ ఛార్జీలపై ఆర్‌బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు

జాతీయం, ఆయుధం: యూపీఐ లావాదేవీలపై ఛార్జీల అంశంపై ఆర్‌బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను బలోపేతం చేయాలంటే అందుకు అయ్యే ఖర్చును ఎవరో ఒకరు భరించాల్సిందేనని పేర్కొన్నారు. ద్వైమాసిక పరపతి విధాన సమీక్ష నిర్ణయాల ప్రకటన అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన.. యూపీఐ ఛార్జీల అంశంపై స్పందించారు. దీనిపై అప్పుడే మాట్లాడడం తొందరపాటే అవుతుందన్న ఆయన.. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిన అవసరం ఉందన్నారు.

యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ ఛార్జీలు విధించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 'ద పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్'లో సవరణలు ప్రతిపాదించారు. ఛార్జీల వివరాలూ ఇంకా ఖరారు కాస్పటికీ, ఈ సవరణ ద్వారా యూపీఐ వంటి చెల్లింపులపై ఎండీఆర్ విధించడానికి మార్గం సుగమం అవుతుంది. ఏ డిజిటల్ చెల్లింపు లావాదేవీలకు ఎండీఆర్ మినహాయింపు ఇవ్వాలనేది ప్రభుత్వం నోటిఫై చేస్తుంది. రూ.2వేలు పైబడిన లావాదేవీలపై ఎండీఆర్ రేటు 0.3% నుంచి 0.5% వరకు ఉండొచ్చని భావిస్తున్నారు. అయితే, ఈ ఛార్జీలు పెద్ద వ్యాపారులకు మాత్రమే వర్తిస్తాయి. లావాదేవీలను ప్రాసెస్ చేసినందుకుగాను వ్యాపారులు బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లకు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి ఈ ఛార్జీలను బ్యాంకులు, పేమెంట్ కంపెనీలు భరిస్తున్నాయి. సాధారణ వినియోగదారులు, చిన్న వ్యాపారులకు వర్తించవు.

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

- ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎన్. రవి

హనుమకొండ, ఆయుధం: తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఆగస్టు 6న (గురువారం) రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎన్. రవి తెలిపారు. ఈ మేరకు జిల్లా అధికారులకు జారీ చేసిన ఆదేశాల్లో, కార్యాలయాల్లో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించాలని, కార్యక్రమాన్ని గౌరవప్రదంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా, ఆగస్టు 6 ఉదయం 11 గంటలకు హనుమకొండ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ఆచార్య జయశంకర్ జయంతి కార్యక్రమానికి జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎన్. రవి కోరారు.

పిల్లలకు ముర్రుపాలు తొలి ఆహారం కావాలి

- డాక్టర్ అనితా రెడ్డి

2 లో

2 లో

మార్కెట్‌లో పారిశుధ్య నిర్వహణ పటిష్టం చేయాలి

- చెత్తను సకాలంలో తరలించి, ఫాగింగ్, డ్రైనేజీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న

ప్రైవేట్ వద్దు.. ప్రభుత్వమే ముద్దు

- అంగన్వాడీలో తన కూతురిని చేర్పించిన సర్పంచ్ జైపాల్ నాయక్

సంగారెడ్డి, ఆయుధం: ప్రభుత్వ విద్యపై విశ్వాసం వ్యక్తం చేస్తూ గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు, బొమ్మారెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ తన కుమార్తె జాదావత్ మోక్ష నాయక్ ను సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా, కెపిహెచ్‌బి కాలనీ ఫేజ్ 2లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అడ్మిషన్ చేయించారు. ఈ సందర్భంగా జైపాల్ నాయక్ మాట్లాడుతూ, చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం, గుడ్లు, ఆటల ద్వారా అభ్యాసం, వర్క్‌బుక్స్, ప్రాథమిక విద్య అందిస్తూ పాఠశాలపై భయం పోగొట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. "ప్రభుత్వ బడుల్లో చదువులు మన పిల్లల జీవితాలకు వెలుగులు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు అనేక సంక్షేమ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. అందుకే నా కూతురిని ప్రభుత్వ అంగన్వాడీలో చేర్పించాను" అని జైపాల్ నాయక్ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రజలు మరింతగా ఆదరించాలని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు.

10న జైల్ భరో కార్యక్రమం

వరంగల్, ఆయుధం; ఈనెల 10న చేపట్టిన జైల్ భరోను క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జయప్రదం చేద్దామని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పేర్కొన్నారు. బుధవారం జైల్ భరో కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు. సంయుక్త కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా సమావేశం శివ నగర్ లోని సిపిఐ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి చుక్క మొగిలి అధ్యక్షతన జరిగింది. ఈనెల 10వ తేదీన జైలు బరో కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. వరంగల్ నగరంలో వరంగల్ తహసిల్దార్ ఆఫీస్ ముట్టడి నర్సంపేటలో ఆర్డీవో ఆఫీస్ ముట్టడి ఉంటుందన్నారు. ''భారత వ్యవసాయ రంగాన్ని విదేశీ స్వదేశీ కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు అమెరికా న్యూజిలాండ్ లతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి. కనీస మద్దతు ధరల చట్టం, రుణం విమోచన చట్టం చేయాలి. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలి. పంటల బీమా పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలి. 2013 భూ సేకరణ చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం, 2011 కౌలు దారుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. పై డిమాండ్ల సాధన కోసం జరుగు కార్యక్రమంలో కార్మిక కర్షక ఇతర ప్రజాసంఘాలు పాల్గొనాలని వారు కోరారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు, కుసుంబ బాబూరావు, రాచర్ల బాలరాజు, ఓదెల రాజయ్య, సుదమల్ల భాస్కర్, వల్లందాస్ కుమార్, ఐత నగేష్, తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా కమిషనర్ సంతకం ఫోర్జరీ విద్యా మాఫియా బరితెగింపునకు నిదర్శనం

- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర

వరంగల్, ఆయుధం: హైడ్రా కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ఫైర్ ఎన్‌వోసీలను ఇంటర్ బోర్డుకు సమర్పించిన ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలల వ్యవహారం రాష్ట్ర విద్యా వ్యవస్థను కుదిపేసే అత్యంత తీవ్రమైన నేరమని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తోందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలీ ఉల్లాఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ప్రభుత్వ అధికారుల సంతకాలను నకిలీ చేసి అనుమతులు పొందే స్థాయికి విద్యా మాఫియా బరితెగించిందంటే ప్రభుత్వ పర్యవేక్షణ ఎంత దారుణంగా విఫలమైందో అర్థమవుతోందన్నారు. వేలాది మంది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ నకిలీ పత్రాలతో కళాశాలలు నడపడం క్షమించరాని నేరమన్నారు. ఇలాంటి సంస్థలపై కేవలం కేసులు నమోదు చేయడం సరిపోదని; వెంటనే గుర్తింపును రద్దు చేసి, యాజమాన్యాలపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదే సమయంలో అధికారులు మరో 60 కళాశాలల ఫైర్ ఎన్‌వోసీలను కూడా పరిశీలిస్తున్నట్లు ప్రకటించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందన్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ జరిపించి, నకిలీ పత్రాల మాఫియాకు సహకరించిన అధికారులు, కళాశాల యాజమాన్యాలను చట్టం ముందు నిలబెట్టాలన్నారు. విద్యార్థుల భద్రత, విద్యా ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల అనుమతులు, ఫైర్ ఎన్‌వోసీలు, భవన భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు
సమన్వయంతో పనిచేయాలి

వేలేరు, ఆయుధం: వేలేరు మండల కేంద్రంలో వేలేరు మండల ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయ, సమీక్ష సమావేశం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, వేలేరు మండల ప్రత్యేక అధికారి విజయ్ చంద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో వేలేరు మండల తహసిల్దార్ కోమి, వేలేరు మండల MPDO కిషన్ నాయక్, వేలేరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, బిల్లా యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీవో సర్పంచులు మాట్లాడుతూ వేలేరు మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్లడానికి సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో వేలేరు మండలంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా సర్పంచులు, గౌరవ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపినారు. సమావేశంలో సర్పంచులు అశోక్, అనిత, కిరణ్, శ్రీనివాస్, రమాదేవి, మానస, సాంబయ్య, వివిధ ప్రభుత్వ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన పెంచాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత,ఐపిఎస్.

హనుమకొండ, ఆయుధం: రాబోవు రోజుల్లో సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోకుండా వుండాలంటే సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై వుందని వరంగల్ పోలీస్ కమినషర్ ఎన్.శ్వేత,ఐపిఎస్ సూచించారు. సురక్షా కా తిరంగా కార్యక్రమములో భాగంగా సెంట్రల్ పోలీసుల అధ్వర్యంలో బాల సముద్రంలోని కాళోజీ కళా క్షేత్రంలో సైబర్ నేరాలపై ప్రభుత్వ పాఠాశాల ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోన్న ఈ కార్యక్రమములో సైబర్ విభాగం అధికారులు ముందుగా సైబర్ నేరగాళ్ళు నేరాలు పాల్పడే తీరుతో ఏవిధంగా అప్రమత్తంగా వుండాలని వివరించడంతో పాటు పోలీస్ జాగృతి కళాబృందం సభ్యులు సంస్కృతి కార్యక్రమాల ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎన్నో సైబర్ నేరగాళ్ళు నేరాలకు పాల్పడుతూ ప్రజల సొమ్మును దొచుకుంటున్నారు. ఉపాధ్యాయుల చేత పోలీస్ అధికారులు సైబర్ నేరాలపై పట్ల అప్రమత్తంగా వుంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దారా కవిత, విద్యాశాఖ సి.యం.ఓ సుమ, హన్మకొండ, సైబర్ క్రైమ్, ఎస్.బి ఎసిపిలు నర్సింహరావు, వెంకటరమణ, జాన్ నర్సింహులు, ఇన్స్పెక్టర్లు రజింత్, శివకుమార్, రవికుమార్,అశోక్, ప్రవీణ్ కుమార్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే క్రాసింగ్ సమస్యలపై పార్లమెంట్ లో ప్రశ్నించిన ఎంపీ

వరంగల్, ఆయుధం; వరంగల్ జిల్లాలో రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద ప్రమాదాలను తగ్గించడంతో పాటు ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం చేపట్టిన రైల్వే ఓవర్ బ్రిడ్జిలు (ఆర్‌వోబీలు), రైల్వే అండర్ బ్రిడ్జిలు(ఆర్‌యూబీలు), లెవల్ క్రాసింగ్‌ల తొలగింపు పనుల పురోగతిపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో కీలక ప్రశ్న లేవనెత్తారు. గత ఐదేళ్లలో వరంగల్ జిల్లాలో ఆమోదించిన ఆర్‌వోబీలు, ఆర్‌యూబీలు, లెవల్ క్రాసింగ్‌ల నిర్మాణ పనుల వివరాలు, వాటి వ్యయం, నిధుల విధానం, ప్రస్తుతం పనుల పురోగతి, ఖర్చు చేసిన నిధులు, పూర్తయ్యే గడువు వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఈమేరకు 2026 జూన్ 1 నాటికి వరంగల్ జిల్లాలో 3 రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, 7 రైల్వే అండర్ బ్రిడ్జిలు, 8 లెవల్ క్రాసింగ్‌లు ఉన్నాయని, ప్రస్తుతం వరంగల్ జిల్లాలో 4 ఆర్‌వోబీ/ఆర్‌యూబీ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. వాటిలో వరంగల్ - చింతలపల్లి మధ్య లెవల్ క్రాసింగ్ నెం.64 వద్ద రూ.77 కోట్లతో ఆర్‌వోబీ నిర్మాణానికి టెండర్ ఖరారైందన్నారు. అలాగే కాజీపేట-వరంగల్ మధ్య లెవల్ క్రాసింగ్ నెం.60, ఎల్గూర్-నెక్కొండ మధ్య లెవల్ క్రాసింగ్ నెం.66, 67 వద్ద మరో మూడు ఆర్‌వోబీలను రాష్ట్ర ప్రభుత్వమే తన స్వంత నిధులతో చేపట్టినట్లు కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.4,883 కోట్ల అంచనా వ్యయంతో 118 ఆర్‌వోబీ/ఆర్‌యూబీ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ జిల్లాలో రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రమాదాల ముప్పు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న ఆర్‌వోబీ, ఆర్‌యూబీ పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా టెండర్ పూర్తయిన పనులు, GAD దశలో ఉన్న ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని కేంద్ర రైల్వే శాఖను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూడు ఆర్‌వోబీల నిర్మాణానికి కూడా రైల్వే శాఖ పూర్తి సహకారం అందించాలని సూచించారు. వరంగల్ జిల్లా ప్రజలకు సురక్షితమైన, అంతరాయం లేని రవాణా సౌకర్యం కల్పించేందుకు పార్లమెంట్ లో తన ప్రయత్నాలను నిరంతరం కొనసాగిస్తానని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు.

ఈవీఎం గోదాం తనిఖీ చేసిన కలెక్టర్

ములుగు, ఆయుధం: ఈవీఎం గోదాం ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు నెలవారి తనిఖీ నిర్వహించారు. బుధవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నెలవారి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిష్టర్ లు సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.డి. సలీం, డిప్యూటీ తహసీల్దార్ నితీష్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

లక్ష్మీపురం మార్కెట్‌లో పారిశుద్ధ్య నిర్వహణను పటిష్ఠం చేయాలి

- చెత్తను సకాలంలో తరలించి, ఫాగింగ్, డ్రైనేజీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న

వరంగల్, ఆయుధం: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్(జీడబ్ల్యూఎంసీ) పరిధిలోని మార్కెట్లలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టి ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. బుధవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎర్ర ప్రియాంకతో కలిసి కమిషనర్ లక్ష్మీపురం మార్కెట్‌ను సందర్శించి పారిశుద్ధ్య పరిస్థితులు, మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్కెట్ పరిధిలో ప్రతిరోజూ ఉత్పత్తి అవుతున్న ఘన వ్యర్థాలను ఆలస్యం లేకుండా సకాలంలో తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రాంపూర్ డంపింగ్ యార్డుకు తరలించడంలో జాప్యం ఏర్పడుతున్న నేపథ్యంలో, చెత్తను ముందుగా బాలసముద్రం ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు తరలించి అక్కడి నుంచి శాస్త్రీయ పద్ధతిలో తరలించే విధంగా కార్యాచరణ రూపొందించాలని పారిశుద్ధ్య అధికారులను ఆదేశించారు. మార్కెట్ పరిసరాల్లో ఎటువంటి అపరిశుభ్ర పరిస్థితులు ఏర్పడకుండా ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, దోమల నివారణ కోసం క్రమం తప్పకుండా ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మార్కెట్‌లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.

జీడబ్ల్యూఎంసీ పరిధిలోని ప్రధాన మురుగు కాలువలు, డ్రైనేజీలను నిరంతరం శుభ్రం చేస్తూ వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ వెజ్-నాన్‌వెజ్ మార్కెట్‌ను కమిషనర్ పరిశీలించారు. మార్కెట్‌లో వ్యాపారులు, వినియోగదారులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్‌వో, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, సీహెచ్‌వో లక్ష్మారెడ్డి, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేష్‌బాబు, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను నిష్పాక్షికంగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు, ఆయుధం: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ములుగు నియోజకవర్గంలో ప్రస్తుతం 303 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.

వీటిలో రెండు పోలింగ్ కేంద్రాలను స్థల మార్పు చేయనున్నట్లు, నాలుగు పోలింగ్ కేంద్రాల పేర్లను మార్చనున్నట్లు, మరో ఐదు నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో నియోజకవర్గంలో మొత్తం 308 పోలింగ్ కేంద్రాలు ఓటర్లకు అందుబాటులో ఉండనున్నాయని తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఓటర్ల సంఖ్య, అందుబాటులో లేని ఓటర్ల వివరాలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు పూర్తి సమాచారం అందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియకు సంబంధించి ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ నుంచి కూడా ఎలాంటి అభ్యంతరాలు అందలేదని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి దశను నిబంధనలకు అనుగుణంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సూచనలు, సలహాలను ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీఓ కె. కృష్ణవేణి, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ బత్తుల సత్యంకు పరామర్శ

వరంగల్, ఆయుధం: శివనగర్ కు చెందిన రిపోర్టర్ బత్తుల సత్యం తల్లి ప్రమీల ఇటీవల పరమపదించిన సందర్భంగా బుధవారం ఆయనను పలువురు పరామర్శించారు. స్వగృహంలో కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్, నరేందర్, సిపిఐ నాయకులు పనస ప్రసాద్, తాటిపాముల వెంకట్రాములు, తదితరులు సత్యంను పరామర్శించారు.

పసిపిల్లలకు ముర్రుపాలు తొలి ఆహారం కావాలి

- డాక్టర్ అనితా రెడ్డి

హనుమకొండ, ఆయుధం: పసిపిల్లలకు ముర్రుపాలు తొలి ఆహారం కావాలని అనురాగ్ సొసైటీ చైర్మన్ ,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డా.అనితా రెడ్డి అన్నారు.

తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం భీమారం కే.యు దగ్గర లోని అంగనవాడీ సెంటర్ ను సందర్శించారు. తల్లిపాల ప్రాముఖ్యత, తల్లి పాలుపడుతున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తల్లులకు, గర్భిణులకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆగస్టు 1 నుండి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తుందని.. సరైన అవగాహన లేక డబ్బాపాలు పడుతున్నారని, తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవని పిల్లలకు రోగనిరోధక శక్తిని, పోషకాహారాన్ని అందిస్తాయని తెలిపారు. పుట్టగానే పసుపు రంగులో వచ్చే ముర్రుపాలు అంత్యంత శ్రేష్ఠమైనవని.. తప్పకుండా శిశువుకి అందేలా చూడాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండి ఇంట్లో పెద్దవారు పిల్లలకు చెప్పేవారని, ఇప్పుడు చిన్న కుటుంబాలలో తెలిసితెలియక బయట జంక్ ఫుడ్ తినడం, జాగ్రత్తలు తీసుకోకపోవడంతో బరువు తక్కువ పిల్లలు పోషకాహార లోపంతో పుడుతున్నారని అన్నారు. అంగన్వాడీ టీచర్స్ ఎంతో ఒపికతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చెబుతున్నారని, గృహ సందర్శన సైతం చేసి సేవలు అందిస్తున్నారని వాటిని వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం ఆహారం తినేముందు చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో చూపించారు. బాలింత దగ్గరకు గృహ సందర్శనకి సైతం డాక్టర్ అనితా రెడ్డి వెళ్లి జాగ్రత్తలు తెలియచేశారు. అంగనవాడీ పిల్లలు వయస్సుకు తగిన బరువు ఉన్నారా లేదా చూసారు, ప్రభుత్వం అంగనవాడీ సెంటర్లపై ఎంతో శ్రద్ధ పెడుతున్నారని పోషకాహార లోపం తో ఏ పిల్లలు ఇబ్బంది పడకూడదనే లక్ష్యముతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని చేయుతనివ్వాలని డాక్టర్ అనితా రెడ్డి కోరారు. అంగనవాడీ టీచర్, సిబ్బంది, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

పిల్లలే దేశ సంపద

- లయన్స్ క్లబ్ అధ్యక్షులు వైద్యం రాజగోపాల్

హనుమకొండ, ఆయుధం: థౌజండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ మార్త పాపయ్య జన్మదినం సందర్భంగా హనుమకొండలోని శిశు సదనంలోని అనాథ పిల్లలకు ఫీడింగ్ కు అవసరమైన పాల ఉత్పత్తులు, ఆహార పదార్థాలు, పారిశుద్ధ్యనికి ఉపయోగపడే డైపర్స్ మొదలైన వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ వైద్యం రాజగోపాల్ మాట్లాడుతూ పిల్లలే దేశ సంపద అని.. వారి సంరక్షణ ప్రభుత్వ బాధ్యతే కాక సమాజంలోని ప్రతి పౌరుని బాధ్యత కూడా అన్నారు. డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ పాము శ్రీనివాస్ మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా మంచి మనసుతో చేసిన ఈ ధర్మకార్యము, అందరికీ ఆదర్శం కావాలనంటూ లయన్ మార్త పాపయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ ప్రెసిడెంట్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు, కార్యదర్శి గంజి నరహరి తదితరులు పాల్గొన్నారు.

ప్రెషర్ గ్రూప్‌గానే సీజేపీ

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక పరీక్షల అక్రమాలకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులకు మద్దతుగా తాము ఝార్ఖండ్‌కు వెళ్లనున్నట్లు అభిజీత్ దీప్కే బుధవారం ప్రకటించారు. జేపీఎస్‌సీ, ఇతర నియామక పరీక్షల అక్రమాలపై ఝార్ఖండ్‌కు చెందని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తుల స్వతంత్ర కమిటీతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తూ, జులై 29 నుంచి రాంచీలో జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగార్థులు నిరవధిక ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఝార్ఖండ్ నిరసనలకు మద్దతు ఇస్తారా అని ప్రశ్నించగా, "మేము కచ్చితంగా ఝార్ఖండ్ వెళ్తాం. వారికి అండగా నిలబడతాం. ఈ ఉద్యమంలో వారి ప్రతి డిమాండ్‌కు పూర్తి మద్దతు ఇస్తాం" అని దీప్కే చెప్పారు.

వాంగ్‌చుక్ మార్గదర్శకత్వంలో!

ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ తమకు మార్గదర్శిగా కొనసాగుతారని, ఆయన నుంచి తాము నిరంతరం సలహాలు తీసుకుంటామని సీజేపీ ప్రధాన ప్రతినిధి సౌరవ్ దాస్ అన్నారు. నీట్ పేపర్ లీక్, ఇతర పరీక్షల అక్రమాలకు వ్యతిరేకంగా నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకోవాలని తాము ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని దాస్ చెప్పారు. ఈ విషయంపై తాము ప్